

# షిర్డీ సాయిబాబా హారతులు

# వాటి విశిష్టతలు



ఇందులో . ...

శ్రీసాయినాధ మూల బీజ మహా మంత్రాక్షర రక్షా స్తోత్రమ్

షిరిడి సాయిబాబా ఆరతులు- వాటి విశిష్టత గురించి . . . .

ఆరతులు ఎవరు రాశారు?

వీటికి ప్రేరణ

అసలు ఆరతులు ఎందుకు చేయాలి?

ఎలా చేయాలి?

ఆరతి ఇవ్వడం వల్ల, వాటిలో పాల్గొనడం వల్ల మనకు కలిగే మేలు ఏమిటి?

ఈ ప్రశ్నలకు సమాధానాల కోసం ఇక చదవండి!!

- సాయిసన్నిధి

# శ్రీసాయినాథ మూల బీజ మహా మంత్రాక్షర రక్షా స్తోత్రమ్

ఓం అత్రిసుపుత్ర శ్రీసాయినాథ
ఓం ఆశ్రిత రక్షక శ్రీసాయినాథ
ఓం ఇందీవరాక్ష శ్రీసాయినాథ
ఓం ఈశితవ్య శ్రీసాయినాథ
ఓం ఉదాత్త హృదయ శ్రీసాయినాథ
ఓం ఊర్జిత నామ శ్రీసాయినాథ
ఓం ఋణ విమోచక శ్రీసాయినాథ
ఓం బలాకార ఒడయ శ్రీసాయినాథ
ఓం ఎదరు వినాశక శ్రీసాయినాథ
ఓం ఏకధర్మ బోధక శ్రీసాయినాథ
ఓం ఐకమత్య ప్రియ శ్రీసాయినాథ
ఓం ఒమ్మిత బోదిత శ్రీసాయినాథ
ఓం ఓంకార రూప శ్రీసాయినాథ
ఓం ఔదుంబరవాసి శ్రీసాయినాథ
ఓం అంబరీశశ్రీ శ్రీసాయినాథ
ఒం అ:శత్రువినాశక శ్రీసాయినాథ
ఓం కరుణమూర్తి శ్రీసాయినాథ
ఓం ఖండోభానిజ శ్రీసాయినాథ
ఓం గణిత ప్రవీణ శ్రీసాయినాథ
ఓం ఘనశ్యామ సుందర శ్రీసాయినాథ
ఓం జ్ఞానగమ్యశివ శ్రీసాయినాథ
ఓం చతుర్ముఖ బ్రహ్మ శ్రీసాయినాథ
ఓం ఛందస్తుతి స్ఫూర్తి శ్రీసాయినాథ
ఓం జగత్రయ ఒడయ శ్రీసాయినాథ
ఓం ఝూగమగ ప్రకాశ శ్రీసాయినాథ
ఓం జ్ఞాన గమ్యశ్రీ శ్రీసాయినాథ
ఓం టంకకదాని శ్రీసాయినాథ
ఓం డంబవిరోధి శ్రీసాయినాథ
ఓం ఢక్కారాద ప్రియ శ్రీసాయినాథ
ఓం ణతపరిపాలిత శ్రీసాయినాథ
ఓం తత్వ జ్ఞాని శ్రీసాయినాథ
ఓం థళిధథిపమణి శ్రీసాయినాథ
ఓం దక్షిణామూర్తి శ్రీసాయినాథ



ఓం ధర్మరక్షక శ్రీసాయినాథ
ఓం నక్షత్రనేమి శ్రీసాయినాథ
ఓం పరంజ్యోతి శ్రీ శ్రీసాయినాథ
ఓం ఫకీర రూప శ్రీసాయినాథ
ఓం బలరామ సహోదర శ్రీసాయినాథ
ఓం భక్తిప్రదాయక శ్రీసాయినాథ
ఓం మశీదువాసి శ్రీసాయినాథ
ఓం యజ్ఞపురుష శ్రీసాయినాథ
ఓం రఘువంశజ శ్రీసాయినాథ
ఓం లక్ష్మణాగ్రజ శ్రీసాయినాథ
ఓం వనవిహారి శ్రీసాయినాథ
ఓం శమీవృక్షప్రియ శ్రీసాయినాథ
ఓం షట్కరీనిజ శ్రీసాయినాథ
ఓం సచ్చిదానంద శ్రీసాయినాథ
ఓం హఠయోగి శ్రీసాయినాథ
ఓం ళబీజాక్షర శ్రీసాయినాథ
ఓం క్షమాశీలశ్రీ శ్రీసాయినాథ



ఇతి శ్రీ మూలబీజ మహామంత్రాక్షర రక్షాస్తోత్రం సంపూర్ణం.

**గమనిక:** దీనిని ప్రతిరోజూ ఒక్కసారి, ప్రతి గురువారం 9సార్లు జపించినట్లయితే సకల కార్యసిద్ధి జరుగుతుంది.



# షిరిడీ సాయి బాబా ఆరతులు–విశిష్టత!




***ఆరతులను ఎవరు రాసారు? ఏ సందర్భంలో రాశారు? వీటికి ప్రేరణ ఏమిటి? అసలు ఆరతులు ఎందుకు చేయాలి? ఎలా చేయాలి? ఆరతి ఇవ్వడంవల్ల, వాటిలో పాల్గొనడం వల్ల మనకు కలిగే మేలు ఏమిటి? వీటి గురించి తెలుసుకుందాం–***

***సాయి మార్గంలో,సన్మార్గంలో సజావుగా పయనించడానికి ముచ్చటైన మూడు మార్గాలున్నాయి. మొదటిది షిరిడీ ప్రయాణం,రెండవది నాలుగు వేళలా ఆరతి పాడుకోవడం,మూడో పని ముందు చేయడం వల్ల మొదటి రెండు పనులు ఏ ఆటంకం లేకుండా జరుగుతాయి. ఆరతి పాడుకోవవడం వల్ల మనస్సుకు ఊరట కలిగి, క్రమేపీ సుహృద్భావ వాతావరణం నెలకొంటుంది. పైగా ఆరతి పాడే ఆ ప్రదేశం పావనమై స్నేహపూరితం,ప్రేమమయం అవుతుంది.***

షిరిడీసాయిబాబా సమాధి మందిరంలో ప్రతిరోజూ నాలుగుసార్లు ఆరతి జరుగుతుంది. ఉదయం.4.30ని॥లకు కాకడ ఆరతి,మధ్యాహ్నం 12గంటలకు మధ్యాహ్న ఆరతి,సూర్యాస్తమయం అంటే గోధూళి వేళలో ధూప్ ఆరతి,రాత్రి 10.30ని॥లకు

శేజ్ ఆరతి జరుగుతాయి. సమాధి మందిరంలో ఆరతి జరుగుతున్నా ద్వారకామాయి,చావడి,గురుస్తాన్,క్యూ కాంప్లెక్స్‌లో కూడా టీ.విల్లో వీక్షిస్తూ ఆరతి జరుపుకోవచ్చు. దేశవిదేశాల్లో ఉన్న షిరిడీ సాయి మందిరాల్లో కూడా ఈ ఆరతులు జరుగుతున్నాయి. ఎందరో భక్తులు తమ ఇళ్లలోను,సత్సంగ్‌కేంద్రాల్లోను ఆరతులు చేస్తున్నారు. అన్నిచోట్లా కలిపి సగటున ప్రతిరోజు సుమారు 30లక్షల మంది షిరిడీ సాయి ఆరతుల్లో పాల్గొంటున్నారు. ఈ సంఖ్య ఇంకా పెరిగేదే కాని తరిగేది కాదు.అంటే, అంతగా ఆయా వేళల్లో సామూహిక ప్రార్థన జరుగుతోందని అర్థం చేసుకోవాలి.

షిరిడి సాయినాథ్ మహారాజ్ కులమతాలకు అతీతమైన అద్భుత అవతారమని తెలుసు. ప్రసిద్ధ దత్త క్షేత్రాలన్నింటిలోనూ క్రమబద్ధంగా ఆరతులు జరుగుతూనే ఉంటాయి. అంతేకాదు వారణాసి,హరిద్వార్ అంటి పుణ్యప్రదేశాల్లో ప్రతినిత్యం కొన్ని వేలమంది గంగానది ఒడ్డున చేరి,సూర్యాస్తమయవేళ గంగా మాతను కీర్తిస్తూ ఆరతి చేస్తారు.

ఉత్తర భారతదేశంలో ఆరతి సాంప్రదాయం చాలా ఎక్కువగా ఉంది. పుణ్యక్షేత్రాల్లో మహాత్ముల సన్నిధిలో సమయపాలన చేస్తూ నియమంగా ఆరతి ఇస్తూ ఉంటారు.



ముఖ్యంగా షిరిడీ సాయి ఆరతుల వల్ల జీవితానికి ఓ శిక్షణ,దాని వల్ల రక్షణ ఏర్పడుతుంది. ఆరతి క్రమబద్ధం చేసుకోవడం వల్ల,మనకు బద్ధశత్రువైన బద్ధకం దూరమవుతుంది. అందువల్ల క్రమశిక్షణ కలిగి మేలు జరుగుతంది. ఆరతి విధానంలో ఓ ప్రత్యేకత ఉంది. మనం సూర్యుని కంటే ముందు లేస్తాం. అరుణోదయం అయితే కానీ సూర్యోదయం అవదు కదా! ఉదయాన్నే బాబాగారిని నిండు హృదయంతో తలచుకొని,కొలుచుకుంటూ సాయి దేవుని వల్ల మనందరకు మేలు జరగాలని కోరుతూ కాకడ ఆరతి (సుప్రభాతం) చేసుకుంటున్నాం. దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యలు,కలిగే ఈతిబాధల వల్ల మనసు పాడయి,బాబా నుండి మరలిపోకుండా ఉండడానికి మధ్యాహ్న ఆరతి చేసుకుంటున్నాం.

సాయంత్రం సూర్యాస్తమయ సమయంలో చీకటి ముసిరిన ఏకాంతం మనల్ని బాధించకుండా ఉండడానికి,మనసు వెళ్లిన దారుల్లోకి మనం వెళ్లకుండా ఉండడానికి సాయినాథుని శరణు వేడుతూ చేసే ఆరతి– ధూప్ ఆరతి. (సాయం సంధ్యా ఆరతి). రోజువారీ కార్యక్రమాలన్నీ పూర్తి చేసుకొని,కృతజ్ఞతా పూర్వకంగా ఇచ్చే ఆరతి–శేజ్ ఆరతి (పవళింపు సేవ). అందులో మళ్లీ చీకటితోటే మా అవసరాలకు మిమ్మల్ని లేపుతాం– అనే అభ్యర్థన కూడా ఉంటుంది. ఇలా ప్రతిరోజూ నాలుగు ఆరతులు చేసుకోవడం వల్ల మనసు మంచి మార్గంలో అంటే, బాబా బాటలోనే పయనిస్తుంది. పైగా ఎక్కడ ఆరతులు క్రమం తప్పకుండా జరుగుతూ ఉంటాయో అక్కడ తాను ఎప్పుడు ఉంటాను. అది బాబాగారి వాగ్దానం ఉండనే ఉంది.

ఇక ఏయే ఆరతి ఎవరు పాడారో,షిరిడీలో ఆరతి విధానం ఎప్పుడు మొదలైందో ఆ విషయాలన్నీ చెప్పుకుందాం. షిరిడీ సాయినాథ్ మహారాజ్‌పై మొట్టమొదట రాసిన పాట–**"ఆరతి సాయిబాబా".** ఈ పాట మధ్యాహ్న, ధూప్ ఆరతుల్లో
ఉంటుంది. ధూప్ ఆరతి– ఈ పాటతోనే మొదలవుతుంది.

ఈ పాట రాసినవారు– మాధవ్ అడ్కర్. ఈ పాటను మాధవ అడ్కర్ 1904 సెప్టెంబర్‌లో రచించి,దాసగణుకు చూపించారు. వాణి,బాణి బాగా బాగా ఉన్నాయని దాసగణు అభినందించి,బాబాగారు చూస్తే బాగుంటుందని సూచించారు.మాధవ అడ్కర్ **"ఆరతి సాయిబాబా"** పాటను బాబాగారికి చూపాడు. బాబాగారు చూసి,బావుందని మెచ్చుకున్నారు. **"ఎవరు ప్రతిరోజూ ఈ పాట పాడతారో వారు నన్ను ఖచ్చితంగా పొందగలుగుతారు"**అంటూ బాబా ఆశీర్వదించారు. పైగా **నా ఆశీస్సులవల్ల కొడుకు పుడతాడు. వాడికి 'రామ్'అని పేరు పెట్టుకో"**అని దీవించారు. కాలక్రమంలోఆ దీవెన ఫలించింది. **"ఆరతి సాయిబాబా"** పాటకు బాబాగారి ఆమోద ముద్ర లభించిందని చెప్పటానికి మరో ఉదాహరణ కూడా ఉంది. బాబాగారు



ఊదితోబాటు ఈపాటను ప్రత్యేకంగా శ్యామా చేత ఓ కాగితం మీద రాయించి రాంగీర్‌బువాకు యిచ్చారు.

రాంగీర్‌బువా బాబాగారి అనుగ్రహంతో జామ్నేర్ వెళ్లి నానాసాహెబ్ చందోర్కర్‌కు ఇచ్చారు. నానా కుమార్తె మైనతాయికి ఊది కలిపిన తీర్థం ఇచ్చి, ఈ ఆరతి పాడగానే ప్రసవ వేదన నుండి విముక్తి లభించి సుఖప్రసవమైంది. అంటే, తాను వెలిగించిన ధునిలోని ఊదికే కాదు. ఈ ఆరతి పాటక్కూడా దివ్యశక్తి ఉందని బాబాగారి అభిప్రాయం. మైనతాయికి సుఖప్రసవం,అంతకు ముందు అడ్కర్‌కు పురుష సంతానం– **'ఆరతి సాయిబాబా'** పాట వల్లే లభించాయి.

ఈ రెండు సంఘటనల అనంతరం బాబాగారి సముఖంలో భక్తులు ఈపాట అప్పుడప్పుడు పాడుతూ ఉండేవారు. ఈ పాట పాడుతుంటే కష్టాలు తొలగిపోతాయని భక్తులకు విశ్వాసం ఏర్పడింది. షిరిడీలో ఆరతులు మొదలైన వెంటనే ఈ పాటన ఆరతుల్లో చేర్చారు.

కృష్ణారావు జోగేశ్వర్ భీష్మ అనే అతను మసీదులో కూర్చుని ఉండగా, ఒకసారి అతను మసీదులో కూర్చుని ఉండగా, బాబా గారు ఉన్నట్టుండి **"నాకు అయిదు లడ్డులు ఇవ్వు"**అన్నారు. భీష్మకు ఏమి అర్థం కాలేదు. బాబాగారు చిలుముపీల్చి అతనికిచ్చాడు. జోగేశ్వర్ భీష్మ చిలుము పీల్చగా అతని ఆలోచనా శక్తి జాగృతం అయింది. మర్నాడు ఉదయానికి కవితావేశం పెల్లుబికి, బాబాగారిపై అయిదు పాటలు రాసాడు. ఆపైన,ఎంత ప్రయత్నించినా ఇంకేమి రాయలేక,మసీదుకు వచ్చి ఆ అయిదు పాటలు బాబాగారి పాదాల చెంత ఉంచాడు. బాబాగారు ఆ పాటలు తీసుకుని చూసి, మళ్లీ భీష్మకే ఇచ్చి పాడి వినిపించమన్నారు. పాడిన తర్వాత బాబాగారు భీష్మ తలపై చేయి ఉంచి ఆశీర్వదించారు. వెంటనే ప్రేరణ కలిగి,మరో నాలుగు పాటలు పాడి వినిపించాడు. అలా భీష్మ కేవలం బాబాగారి దయతో,ప్రేరణతో 9పాటలు రాసాడు. ఆ విషయం భీష్మే అందరికీ సవినయంగా చెప్పాడు.

అప్పటిదాకా తాను, ఇతరులు రాసిన ఆరతులు,అబంగాలు అన్నీ కలిపి భీష్మ ఓ పుస్తకం తయారు చేసాడు. కపర్దే దాని ముద్రణభారం వహించాడు. ఆరతులు సక్రమంగా ఇవ్వడానికి కృషి చేసింది రాధాకృష్ణమాయి.

10-12-1909 నుండి రోజు విడిచి రోజు బాబాగారు చావడిలో నిద్రించడం మొదలుపెట్టారు. 10-12-1910 నుండి, అంటే బాబా గారి చావడి ప్రవేశం జరిగిన సంవత్సరం తర్వాత చావడిలో ఆరతులు ప్రారంభమయ్యాయి.

**"సదా సతంస్వరూపం చిదానందకందం"** అనే పాటను ఉపాసనీ బాబా రాశారు. సాధారణంగా ఏ పాటనైనా ఎవరైనా మొదట్నుంచీ రాస్తారు. కానీ ఈ పాట ఉపాసనీ బాబా అలా రాయలేదు. 1912 శ్రావణ పౌర్ణమి రోజున బాబాగారి పాదుకలు వేపచెట్టు మొదట్లో ప్రతిష్టించారని సాయి సచ్చరిత్ర చదివినవారందరికీ తెలుసు. పాదుకలు తయారుచేయడానికి



ముందు ఆ నమూనాను ఉపాసనీబాబాకు చూపగా, ఆయన కొన్ని మార్పులు చేసి పద్మం,శంఖం,చక్రం మొదలైనవి చేర్చి బాబా యోగశక్తిని,వేపచెట్టు గొప్పదనాన్ని తెలిపే శ్లోకం రాసి వాటిని కూడా జతపరచుచున్నారు. ఆ శ్లోకం ఇది–

***‘ సాదానింబ వృక్షస్య మూలాధివాసాత్***
***సుధాస్రావిణం తిక్తమప్య ప్రియంతం***
***తరుం కలపవృక్షాధికం సాధయంతం***
***నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్”***

అప్పట్లో ఈ శ్లోకం మాత్రమే పాదుకలపై చెక్కించడానికి రాసిన ఉపాసనీ – కాలక్రమంలో ముందు వెనకల శ్లోకాలు రాసారు. 1912 డిసెంబరు తర్వాత **“సదాసత్స్వరూపం”**పాట సాయి ఆరతుల్లోకి వచ్చి చేరింది.

**తాత్యాసాహెబ్** నూల్కర్ 1909లో మొదటి సారిగా షిరిడీ వచ్చాడు. బాబాగారి మీద ప్రేమతో, ఆయన్ని చూడకుండా ఉండలేక షిరిడీలోనే ఉం డిపోయాడు.బాబా సమక్షంలో మొట్టమొదట ఆరతివ్వడం మొదలు పెట్టిన తాత్యాసాహెబ్ నూల్కర్, ఆపని ఎంతో భక్తివిశ్వాసాలతో చేసేవాడు.ఉదయం కాకడ ఆరతి,రాత్రి శేజారతి చావడిలో ఇచ్చేవారు. మధ్యాహ్న ఆరతి ద్వారకా నిలబడి, అన్యన్యమైన భక్తిశ్రద్ధలతో బాబాగారికి ఆరతి ఇచ్చేవాడు.

ముందుగా తాత్యాసాహెబ్ నూల్కర్,ఈపైన మేఘ శ్యాముడు, ఆ తర్వాత బాపు సాహెబ్ జోగ్ (సఖారాంహరి) బాబా గారికి ఆయన శరీరంతో ఉన్నప్పుడే స్వయంగా ఆరతులు ఇచ్చేవారు.

బాబాగారు శరీరం విడిచిపెట్టాక,శ్యామా మేనమామయిన లక్ష్మణ్ మామా జోషికి స్వప్నంలో కనిపించి, **“త్వరగా లే, బాపు సాహెబ్ జోగ్ నేను మరణించాననుకుంటున్నాడు. అందుకే ఆరతి వ్వడానికి రావడం లేదు.నువ్వొచ్చి కాకడ ఆరతియ్యి”**అని అన్నారు. జోషి వచ్చి ఆరతిచ్చాడు. ఇక్కడ మనం అర్థం చేసుకోవాల్సింది ఏమిటంటే బాబాగారు దేహాన్ని వదిలిపెట్టడం అవతార సమాప్తి కాదని,సాయి పరమాత్మ అవతారం ఇంకా కొనసాగుతూనే ఉం దనీ, ఉంటుందనీ, అందుచేత ఆయన మరోజన్మ ఎత్తాల్సిన అవసరం లేదని, అందుకే సమాధి మందిరంలో ఆరతులు క్రమం తప్పక నాలుగువేళలా జరుగుతూనే ఉన్నాయి. ఉ ంటాయి.సమాధి నుండే తాను సర్వకార్యాలూ నిర్వర్తిస్తానని బాబాగారు ఏకాదశ వచనాల్లో చెప్పిన మాట మరువకూడదు.

షిరిడీలో బాబాగారు శరీరంలో ఉన్నప్పుడు ముందుగా ద్వారకామాయిలో మధ్యాహ్న ఆరతి ఒక్కటే జరిగేది.రోజు విడిచి రోజు చావడిలో పడుకునేటప్పుడు శేజారతి ఆ మర్నాడు ఉదయం కాకడ ఆరతి జరిగేవి. ధూప్ ఆరతి మొదట సాఠేవాడాలో (ప్రస్తుతం గురుస్థాన్) ఆపైన దీక్షిత్‌వాడాలో (ప్రస్తుతం మ్యూజియం) జరిగేవి. నాలుగు ఆరతుల్లో మొత్తం 30పాటలున్నాయి.

అందులో బాబాగారి గురించి ఉన్నవి 16,మిగిలినవి 14, మహారాష్ట్రలో ప్రచారంలో ఉన్న పాటలు. వీటిలో…



**శ్రీకృష్ణ జోగేశ్వర్ భీష్మ రాసిన పాటలు-**
''ఉఠా ఉఠా శ్రీసాయినాథ గురుచరణ కమల దావా"
"ఘేఉని పంచారత కరూబాబాన్నీ ఆరతి"
"కాకడ ఆరతి కరీతో సాయినాథ దేవా"
"ప్రభావ సమయా సభా శుభ రవీ ప్రభా ఫా కలీ"
"ప్రేమేయా అష్టకాశీ",
"శ్రీసద్గురు బాబా సాయి హెూ" (ఇవి కాకడ ఆరతిలోనివి)
"జయదేవ జయదేవ దత్తా అవధూత"
శ్రీసాయీ అవధూత" (మధ్యాహ్న ఆరతిలోనిది),
"జైజై సాయినాథ ఆతా వహుడావే మందిరీ హెూ",
"ఆతాస్వామీ సుఖే నిద్రా"(శేజారతి లోనివి)
**దాసగణు మహారాజ్ రాసిన పాటలు:-**
"సాయి రహమ్‌నజర్‌నజర్ కరేనా"
"రహమ్ సజర్ కరో"(ఇవి రెండు కాకడ ఆరతిలోనిది)
షిరిడీ మాఝేపండరిపుర
సాయిబాబా రమావర
(మధ్యాహ్న ఆరతి, ధూప్ ఆరతిల్లో వస్తుంది)
**1912లో ఉపాసనీ మహారాజ్ రాసాక ఆరతుల్లో చేరిన పాట:-**
'సదా సత్యరూపం' (మధ్యాహ్న,ధూప్ ఆరతుల్లో వస్తుంది)
మాధవ అడ్కర్ రాసిన పాట: –
"ఆరతి సాయిబాబా"(మధ్యాహ్న,ధూప్ ఆరతుల్లోనిది)
మోహన్‌రాజ్ రాసిన పాట: –
"అనంతా తులాతే కసే రేస్తవావే"(మధ్యాహ్న,ధూప్ ఆరతు ల్లోనిది)
బి.వి.దేవ్ రాసిన పాట: –
"రుసోమమప్రియాంబికా,మజవరీ పితాహీరుసో"
(ధూప్ ఆరతిలో వచ్చే ఈ పాట సాయి ఆరతుల్లోకి కొంత ఆలస్యంగా వచ్చి చేరింది)
**తుకారాం రాసిన పాటలు:-**
''జోడునియా కరాచరణీ ఠేవిలామాథా"
"భక్తీ చియా పోటీ బోధ్ కాకడజ్యోతి"
(ఇవి రెండు కాకడ ఆరతిలోనివి)
"ఓవాళూ ఆరతి మాఝూ సద్గురునాథా"
పాహే ప్రసాదాదీ వాట",
"పావలా ప్రసాద ఆతా విఠో నిజావే",
(శేజారతి లోనివి)
**.నామదేవ్ రాసిన పాటలు:-**
"ఉఠా నాండురంగా ఆతా దర్శన ద్యా–సకళా",
"ఉఠా సాధుసంత" (కాకడ ఆరతిలోనిది)
జానాబాయి రాసిన పాటలు: –
"ఉఠా పాండురంగా ప్రభాత సమయోపాతలా"
"తుంజకాయదేవుసావళ్యామీ ఖాయా తరి హెూ"
(కాకడ ఆరతి లోనివి)
**రామజనార్ధన స్వామి రాసిన పాట:-**



***"ఆరతి తుకారామా స్వామి సద్గురుధామా" రామేశ్వరభట్ రాసిన పాట:-***

ఒక్క ధూప్ ఆరతి (సాయం సంధ్యా ఆరతి) తప్ప మిగిలిన మూడు ఆరతులు 5వత్తులతో ఇస్తారు. ఈ సృష్టి పంచభూతాల సమ్మేళనం కాబట్టి, మన దేహం పంచభౌతికం కాబట్టి అందుకు సంకేతంగా ఆవు నేతితో వత్తులు తడిపి ఇస్తారు. ఆవు నేతితో పెట్టే దీపం వైరాగ్యానికి చిహ్నం. **ధూప్ ఆరతి మాత్రం–** ఆరతి అయ్యాక సమాధి మందిరం,గురుస్థాన్,ద్వారకామాయిల్లో వరుసగా నైవేద్యం అర్పిస్తారు. ద్వారకామాయికి వచ్చిన నైవేద్యాన్ని ధునికి, బాబాగారి ఫోటోకు మధ్యగా ఉంచి, రెండు భాగాలుగా చేసి, అందులో ఓ భాగాన్ని మళ్ళీ మూడు భాగాలుగా చేస్తారు. రెండు భాగాలుగా చేసిన మొదటి సగాన్ని ధునికి సమర్పిస్తారు. మరో సగంలోని మూడు భాగాల్లో ఓ భాగం మసీదులోని కోళంబ (మట్టి పాత్ర)లో ఉంచి,మరో భాగం ద్వారకామాయిలో భక్తులకు పంచిపెట్టి, మూడో భాగాన్ని మళ్లీ సమాధి మందిరానికి తీసుకువెడ తారు.

***ఇక ఆరతులకు ముందు ధుని సంగతి చెప్పుకుందాం:-***

కాకడ ఆరతికి ముందు ద్వారకామాయి నుండి ధునితో కూడిన ధూపం విడివిడిగా సమాధి మందిరానికి, చావడికి వెడు తుంది. మధ్యాహ్న ఆరతికి ముందు కూడా అలాగే వెడుతుంది. ధూప్ ఆరతికి ధుని ధూపంతో సహా సమాధి మందిరానికి మాత్రమే వెడుతుంది. ధూప్ ఆరతి అయ్యాక, అది చావడికి వెళ్లి అక్కడున్న పాత్రలోకి చేరి ఖాళీ పాత్ర మాత్రం ద్వారకామాయికి వచ్చి చేరు తుంది. శేజ్ ఆరతికి ధుని ధూపంతో బాటు సమాధి మందిరానికి మాత్రమే వెళ్లి రాత్రంతా అక్కడే ఉంటుంది.

***అసలు ఆరతి అంటే ఏమిటి? ఎలా ఇవ్వాలి?***

ఆరతి అనేది సులభమైన పద్ధతిలో భక్తి వ్యక్తీకరణకు
ఉద్దేశించిన అగ్నితో కూడిన సాంప్రదాయం. సామూహిక భక్తి సమావేశాల్లో నెయ్యితో వెలిగించిన వత్తులున్న దీపాలు తిప్పుతూ
భక్తిగీతాలు ఆలపిస్తారు.

ఆరతి ఇవ్వడం, చేతుల్తో కళ్లకు అద్దుకోవడమే కాకుండా దేవునికి ముఖ్యంగా గురుదేవునికి, సాయి దేవునికి ఆరతి ఇస్తుండగా తదేకంగా వీక్షించడమూ పుణ్యప్రదమే కాక యోగ క్షేమదాయకము కూడా. ఆరతి కార్యక్రమంలో పూజారి ఆరతి దీపాన్ని కుడి చేత్తో విగ్రహం ముందు తిప్పుతూ ఎడమ చేత్తో గంటను వాయిస్తూ ఆరతి మొదలుపెడతాడు.

ముందుగా ఆరతి దీపాన్ని బాబాగారి పాదాల వద్ద నాలుగుసార్లు తిప్పుతారు. ఆపైన నాభివద్ద రెండుసార్లు,ముఖం వద్ద ఒకసారి,శరీరమంతా ఏడుసార్లు తిప్పుతారు. తర్వాత



ఆరతిని పాదాల నుండి శిరస్సు వరకు మూడుసార్లు తిప్పుతూ ఆరతి పాడుతూ ఉంటారు. బాబాగారు శరీరంతో ఉన్నప్పుడు ఆరతి ఇలాగే జరిగేది.

**ముందుగా నాలుగుసార్లు తిప్పడానికి అర్థం:-**

మనకు చతుర్విధ ఫల పురుషార్థాలు కలగాలని, రెండు సార్లు ఎందుకంటే మన జీవాత్మ ఆ పరమాత్మలో ఏకం కావాలని, ఒక్కసారి దేనికంటే మనకు, ఆయనకు మధ్యయున్న **"అడ్డుగోడ"** తొలగిపోయి అభేద భావం ఏర్పడాలనీ, చివరగా మనం సప్త సముద్రాల ఆవల ఉ న్నా, ఆ దయాసముద్రుడు తప్పక మనల్ని కాపాడి ఉ ద్ధరించాలనీ, మూడుసార్తు దేనికంటే త్రిగుణాలకు అతీతులం కావాలని,అందుకే సాధ్యమైనంత వరకు ఒకే స్వరంలో అనన్యమైన భక్తి భావంతో అందరం ఆరతులు చేసుకోవాలి.హార్మోనియం,తబల, చిడతలు, గంట, మద్దెల ఇలాంటి వాయిద్యాల సహకారం ఆరతుల్లో ఉంటే బావుంటుంది. ఒకరు బాగా పాడుతున్నారు. మరొకరు బాగా పాడటం లేదు.అనే భేదభావం లేకుండా సామూహికంగా చక్కటి భక్తి ప్రసరించడానికి ఈ సమూహిక ఆరతులు ఎంతగానో దోహదం చేస్తాయన్న విషయం మరచిపోకూడదు.

**మరో మాట:-**

ఆరతులల సమయంలో అందరూ ప్రశాంతంగా తర తమ భేదాలు లేకుండా హాయిగా స్థిరచిత్తులై ఉంచాలి. ఎందుకంటే ఆరతి సమయంలో బాబాగారు తమ గద్దెపై ప్రశాంతంగా కూర్చొని ,ఎంతో ప్రసన్నంగా ఉండేవారు. **అంతేకాదు...**

ద్వారకామాయిలో ఆరతి సమయంలో అందంగా అలరించబడిన బాబా గుర్రవ శ్యామ కర్ణ సభామండపంలో అంటే ప్రస్తుతం తాబేలున్న ప్రదేశంలో ఆరతి పాటలకు తాల వేస్తున్నట్టు శిరస్సు ఊపుతూ కాళ్లు అడించేది. ఆరతి పూర్తవగానే మసీదు మెట్ల మీద ముందు కాళ్లను ఉంచి బాబాగారికి వంగి నమస్కరించేది. బాబా మున్ముం దుగా శ్యామకర్ణ నుదుట ఊదీ అనుగ్రహించిన తర్వాతే ఇతరులకు ఊదీ ఇచ్చేవారు. అంచేత శిరిడీ సాయి ఆరతులకు మనుషులే

కాదు.జంతువులు కూడా ఆనందించేవనీ,ఆరతిలో పాల్గొనేవనీ అర్థం చేసుకోవాలి. ఈ విషయాన్ని గుర్తుచేసుకుంటూ బాబాగారి విగ్రహం ఎదుట కానీ,ఫోటో ముందు కాని మన ప్రదేశాల్లో ఆరతులు పాడుకోవాలి.

**ఇంకోమాట:-**

శేజారతిలో **'ఆరతి జ్ఞానరాజా','ఆరతి తుకారామ'** పాటలున్నాయి. తన జీవితంలో ఎవరికీ నమస్కరించని సాయినాథ్ మహాప్రభువు – పై రెండు పాటలు మొదలవగానే చేతులు జోడించి నమస్కరించేవారు. అది వినయానికి **"మచ్చుతునక".**



నాలుగు ఆరతులు క్రమం తప్పకుండా పాడుకునే ముందు ఓ సవినయ విన్నపం. మన గురుదేవులు షిరిడీసాయి చెప్పినట్టు ఆరతి పాడుకునే విషయంలో కూడా **"మనలో మనకు పోటీవద్దు".** ఒకరు బాగా పాడుతున్నారు. మరొకరు బాగా పాడటం లేదు అన ఆలోచన వద్దు. ఇదేమీ పాటల పోటీకాదు. కానీ బహుమతి ప్రధానం ఉంది. సాయి దయ అనే బహుమతి ప్రసాదించ బడు తుంది. సాయి దృష్టిలో మనందరం సమానమే. సాయి మానవ హారం అనే కదంబమాలలో సాయికి ఏ పువ్వంటే ఇష్టం? ఆయనకు అన్ని పువ్వులు ఇష్టమే.

**అయితే ఒక్క విషయం:-**

ఆరతి పాడేటప్పుడు ఒకరిద్దరు కాస్త ముందు వెనకలయి నపుడు వారు స్వరం తగ్గించి,లేదా ఓ లిప్తకాలం ఆగి,అందరితో
మళ్లీ ఆరతి పాట అందుకోవడం మంచిది. అప్పుడు ఎవరి ఏకాగ్రత భంగం కాదు. భక్తి భావం దెబ్బతినదు.

కొత్తగా ఆరతి పాడేవారు. సామూహిక ఆరతిలో పాల్గొనే వారు. వారికి తీరిక దొరికినపుడు బాబాఫోటో ముందు కూర్చుని ఆరతి పాడుకోవడం,భావం చదివి,అర్థం చేసుకోవడం సత్ఫలి తాలు ఇస్తుంది. భక్తి భావం దృఢపడుతుంది.

**కాకడ ఆరతి:-**

**సమయం: ఉదయం-గం॥ 4.30ని.లకు-**

**(మేలుకొలుపు ఆరతి-ప్రాత:కాల ఉపాసనా క్రమము)**

దీపము,అగరుబత్తి వెలిగించి వెన్న నివేదించి,5వత్తులతో ఆరతి ఇవ్వాలి

శ్రీసచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్ కీ జై

**ప్రాత:కాల స్తవనము 1 (భూపాళీ రాగం)**

**(సంత్ తుకారామ్)**

*జోడునియా కర చరణీ ఠేవిలా మాథా।*
*పరిసావీ వినంతీ మాఝీ పండరీనాథా॥ (1)*
*అసో నసో భావ ఆలో తు?ఇయా ఠాయా ।*
*కృపాదృష్టీ పాహే మజకడే సద్గురూరాయా ॥ (2)*
*అఖండీత సావే ఐసే వాటతే సాయీ।*
*సాండూనీ స్కఓచ ఠావ్ థోడాసా దేఈ ॥ (3)*
*తుకా మ్హణే దేవా మాఝీ వేడీవాకుడీ ।*
*నామే భవ పాశ్ హాతీ ఆపుల్యా తోడీ॥ (4)*

**ప్రాత: కాల స్తవము-2 (భూపాళీ రాగం)**

**(సంత్ జనాబాయి)**

*ఉఠా పాండురంగా ప్రభాత సమయో పాతలా।*



*వైష్ణవాంచా మేళా గరుడ పారీ దాటలా ॥ (1)*
*గరుడ-పారా పాసుని మహా ద్వారా పర్యంతా ।*
*సురవరాంచీ మాందీ ఉబీ జోడూనీ హాత్ ॥ (2)*
*శుక-సనకాదిక నారద-తుంబర భక్తాంచ్యా కోటీ ।*
*త్రిశూల డమరూ ఘేఉని ఉభా గిరిజేచా పతీ ॥ (3)*
*కలీయుగీంచా భక్త నామా ఉభా కీర్తనీ ।*
*పాఠీమాగే ఉభీ డోళా లావునియా జనీ ॥ (4)*

**3.ఉఠా ఉఠా (భూపాళీ రాగం)**
**(శ్రీకృష్ణ జోగేశ్వర్ భీష్మ)**

ఉఠా ఉఠా శ్రీసాయినాథ గురు చరణకమల దావా ।
ఆధి-వ్యాధి భవాప వారునీ తారా జడబీవా ॥
గేలీ తుమ్హా సోడునియా భవ తమ రజనీ విలయా ।
పరి హీ అజ్ఞానాశీ తుమచీ భులవి యోగమాయా॥
*శక్తి న అమ్హాయత్కించితహీ తిజలా సారాయా।*
*తుమ్హీచ తీతే సారుని దావా ముఖ జన తారాయా ॥*
*భో సాయినాథ మహారాజ భవతిమిరనాశక రవీ ।*
*అజ్ఞానీ అమ్హీకితీ తవ వర్ణావీ థోరవీ।*
*తీ వర్ణితా భాగలే బహువదనీ శేష విధి కవీ ॥*
*సత్కృప హోఉని మహిమా తుమచా తుమ్హీచ వదవావా ।*
*ఆధి-వ్యాధి భవతాప వారునీ తారా జడజీవా ॥*
*భక్త మనీ సద్భావ ధరూని జే తుమ్హా అనుసరలే ।*
*ధ్యాయాస్తవ తే దర్శన తుమచేద్వారి ఉభే ఠేలే॥*
*ధ్యానస్థా తుమ్హాస పాహుని మన అముచే ధాలే।*
*పరి త్వద్వచనామృత ప్రాశాయాతే ఆతూర ఝూలే ॥*
*ఉఘడూని నేత్రకమలా దీనబంధు రమాకాంతా ।*
*పాహి బా కృపాదృష్టీ బాలకా జశీ మాతా ।*
*రంజనీ మధరవాణీ హరి తాప సాయినాథా।*
*అమ్హీచ అపులే కార్యస్తవ తుజ కష్టవితో దేవా।*
*జహాణ కరశిల ఐకుని ద్యానీ భేట కృష్ణ-ధావా॥*
*ఉఠా ఉఠా శ్రీసాయినాథ గురు చరణకమల దావా।*
*ఆధి-వ్యాధి భవతాప వారునీ తారా జడజీవా॥ (2)*

**4.ఉఠా పాండురంగా (భూపాళీరాగం)**
**(సత్ నామదేవ్)**

*ఉఠా పాండురంగా ఆతా దర్శన ద్యా సకళా ।*

ఝూలా అరుణోదయా సరలీ నిద్రేచీ వేళా॥ (1)
సంత సాధు మునీ అనఘే ఝూలేతీ గోళా౹
సోడా శేజే సుఖా ఆతా బఘుద్యా ముఖకమళా॥ (2)
రంగమండపీ మహాద్వారీ ఝూలీసే దాటీ౹
మన ఉతావీళ రూప సహావయా దృష్టీ॥ (3)
రాహీ రఖుమాబాఈ తుమ్హాయేఉః ద్యావదయా౹
శేజ్ హాలవునీ జాగే కరా దేవరాయా ॥ (4)
గరుడ హనుమంత ఉభే పాహతీ వాట్౹
స్వర్గీచే సురవర ఘేఉని ఆలే బోభాట్ ॥ (5)
ఝూలే ముక్తద్వార లాభ ఝూలా రోకడా ।
విష్ణుదాస నామా ఉబా ఘేఉని కాకడా॥ (6)



**5.పంచారతి (అభంగము)**


**(శ్రీకృష్ణ జోగేశ్వర్ భీష్మ)**

ఘేఉని పంచారతీ - కరు బాబాంచీ ఆరతీ ।
ఉఠా ఉఠా హూబాంధవ - ఓవాళూ హో రమాధవ ।
కరూనియా స్థీర మన - పాహు గంభీర హే ధ్యాన ।
కృష్ణనాథా దత్తసాయీ- జడో చిత్త తుఝే సాయీ॥

**6.చిన్మయ రూప (రారడ ఆరతి)**

**(శ్రీకృష్ణ శాస్త్రి జోగేశ్వర్ భీష్మ)**

కాకడ ఆరతీ కరీతో సాయినాథ్ దేవా ।
చిన్మయరూప ధాఖవీ ఘేఉని బాలక-లఘు సేవా ॥
కామక్రోధ మద మత్సర ఆటునికాకడ కేలా ।
వైరాగ్యాచే తూప ఘాలుని మీ తో భిజనీలా ॥
సాయినాథ గురుభక్తిజ్వలనే తో మీ పేటవిలా ।
తద్వృత్తీ జాళునీ గురూనే ప్రకాశ పాడిలా ।
ద్వైత-తమా నాసునీ మిళవీ తత్స్వరూపి జీవా॥
చాతీఇన్మయరూప దాఖనీ ఘేఉన బాలక-లఘు సేవా ।
కాకడ ఆరతీ కరీతోాఆయినాథ్ దేవా౹
చిన్మయరూప దాఖవీ ఘుఉని బాల-లఘు సేవా ॥
భూ-ఖేచర వ్యాపూనీ అవఘే హృత్కమలీ రాహశీ ।
తోచిదత్తదేవ శజరిడీ రాహుని పావశీ ।
రాహున యేథే అన్యత్రహి తూ భక్తాస్వత ధావసీ ।
నిరసునియా సంకటా దాసా అనుభవ దావిసీ౹
న కలే త్వల్లీలాహీ కోణ్యా దేవా వా మానవా॥
చిన్మమారూప దాఖనీ ఘేఉని బాలక-లఘు సేవా౹



*కాకడ ఆరతీ కరీతో సాయినాథ్ దేవా ।*
*చిన్మయరూప దాఖవీ ఘేఉని బాలక-లఘు సేవా ॥ (2)*
*త్వద్యశ దుందుభీనే సారే అంబర హే కోందలే ।*
*సగుణ మూర్తి పాహణ్యా ఆతుర జన శిరిడీ ఆలే।*
*ప్రాశుని త్వద్వచనామృత అముచే దేహభాన హరపలే।*
*కృపా కరోని సాయిమాఉలే దాస పదరి ఘ్యావా ॥*
*చిన్మయరూప దాఖవీ ఘేఉని బాలక-లఘుసేవా।*
*కాకడ ఆరతి కరీతో సాయనాథ్ దేవా।*
*చిన్మయరూప దాఖవీ ఘేఉని బాలక-లఘుసేవా॥ (3)*

**7.పండరీనాథా! (కకడ ఆరతి)**

**(సంత్ తుకారామ్)**

భక్తీచియా పోటీ బోధ కాకడా జ్యోతీ।
పంచప్రాణ జీవే భావే ఓవాళూ ఆరతీ॥
పంచప్రాణ జీవే భావే ఓవాళూ ఆరతీ॥ (1)
ఓవాళూ ఆరతీ మాఝ్యా పండరీనాథా,మాఝ్యా సాయినాథా ।
దోన్హీకర జోడూని చరణీ ఠేవిలా మాథా ॥
కాయ మహిమా వర్ణు ఆతా సాంగణే కీతీ।
కోటీ బ్రహ్మహత్యా ముఖ పాహతా జాతీ॥(2)
రాహీ రఖుమాబాయీ ఉభ్యా,దోఘే దో బాహీ।
మయురపింఛ్ఛ చామరే ఢాళితే ఠాయీంచే ఠాయీ॥(3)
తుకా మ్హణే దీప ఘేఉని ఉన్మనీత శోభా ।
విటేవరీ ఉభా దిసే లావణ్య-గాభా।7 (4)

**8.ఉఠా ఉఠా (సదము)**

**(సంత్ నామదేవ్)**

ఉఠా సాధుసంత సాధా ఆపులాలే హిత ।
జాయిల జాయిల హా నరదేహ మగకైచా భగవంత॥(1)
ఉఠోనియా పహటే బాబా ఉభా అసే వీటే।
చరణ తయాంచే గోమటే అమృతదృష్టీ అవలోకా॥(2)
ఉఠా ఉఠా హెూ వేగేశీ చలా జాఉయా రాఉళాశీ
జళతిల పాతకాంచ్యా రాశీ కాకడ ఆరతీ దఖిలియా॥(3)
జాగే కరా రుక్మిణీవర, దేవ ఆహే నిజసురాత్ ।
వేగే లింబలోణ కరా దృష్ట హెూఇల తయాసీ॥(4)
దారీ వాజంత్రీ వాజతీ ఢోలు ధమామే గర్జతీ।
హెూతసే కాకడ ఆరతి మాఝ్యా సద్గురురాయాచీ॥(5)